క్లుప్తంగా

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ


విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న నాయకులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం జిల్లేడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం గిఫ్ట్ ఏ స్మైల్ సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బ్యాగులు పంపిణీ చేసినట్లు సంస్థ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యుడు పొట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బాబురావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్లేట్ల పంపిణీ


ప్లేట్లు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాము, నాయకులు

మొయినాబాద్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు చేస్తున్న సేవలు ఎనలేనివని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుమ్మరి రాము, ఎన్కెపల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని ఎన్కెపల్లి అనుబంధ గ్రామమైన జీవన్‌గూడ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వారు భోజన ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్కెపల్లి, జీవన్‌గూడ గ్రామస్తులు శ్రీనివాస్, రవీందర్, సురేష్‌యాదవ్, సునీల్, కరణ్ చంద్, ప్రవీణ్‌రెడ్డి, విగ్నేష్, రాజేష్‌గౌడ్, నర్సింహ్మరాజుగౌడ్, సునీల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి


వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

మొయినాబాద్‌రూరల్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఛలాన్‌లు పెండింగ్‌లో ఉన్నవారు వెంటనే చెల్లించాలని సూచించారు. ప్రతి ఒక్క వాహనాదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ చందర్, సిబ్బంది శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి వెళ్లిన ఎమ్మెల్యే


ఢిల్లీ వెళ్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాయకులు

షాద్‌నగర్: జాతీయ ఓబీసీ కాన్ఫరెన్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఢిల్లీ వెళ్లారు. బీసీ వర్గాలకు ప్రాధాన్యత కల్పించాలని, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట నాయకులు రాయికల్ శ్రీను, సీతారాం ఉన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

ఎంపీడీఓ వెంకయ్య

శంకర్‌పల్లి: రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడూ వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ వెంకయ్య సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలన్నారు. విధుల్లో ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దని, అలాంటి వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీఓ గిరిరాజు తదితరులు పాల్గొన్నారు.

అందని ఆసరా!

- రెండు నెలలుగా పింఛన్‌లు చెల్లించని ప్రభుత్వం
- లబ్ధిదారులకు తప్పని తిప్పలు
- ప్రతీ నెలా అందించాలని వేడుకోలు


చౌదరిగూడలో పంచాయతీ కార్యాలయానికి పింఛన్ డబ్బుల కోసం వచ్చిన లబ్ధిదారులు (ఫైల్)

కొందుర్గు: ప్రభుత్వం నిరుపేదలకు అందించే ఆసరా పింఛన్లు లబ్ధిదారులకు రెండు నెలలుగా అందడం లేదు. దీంతో గ్రామాల్లో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఇబ్బందులు తప్పడం లేదు. నిరుపేదలు కిరాణ దుకాణాల్లో అరువు పెట్టి ఇంట్లో అవసరమైన సరుకులు తెచ్చుకుంటారు. పింఛన్ డబ్బులు వచ్చిన వెంటనే అరువు తీర్చి మళ్లీ కొత్త ఖాత రాయించుకోవడం అలవాటుగా మారింది. అదేవిధంగా ఆరోగ్యం బాగాలేని సమయంలో కొడుకులు, కూతుళ్లు పట్టించుకోకున్నా పింఛన్ డబ్బులు వచ్చిన వెంటనే వైద్యం చేయించుకోవడానికి ఆస్పత్రికి వెళ్తామని ధీమాగా ఉంటారు. అయితే గత రెండు నెలలుగా పింఛన్ డబ్బులు రాకపోవడంతో లబ్ధిదారులు ఆవేదనకు లోనవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు పింఛన్ డబ్బులు ఇప్పించాలని కోరుతున్నారు.

పింఛన్ రాక ఇబ్బంది

కొందుర్గు మండలంలోని 22 గ్రామపంచాయతీలకు గాను 3,184 మంది లబ్ధిదారులు ఉన్నారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు గాను 3,436 మందికి పింఛన్ డబ్బులు పంపిణీ చేయాల్సి ఉంది. వారందరికీ రెండు నెలలుగా పింఛన్లు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి తమకు ప్రతీ నెల పింఛన్ డబ్బులు ఇప్పించాలని కోరుతున్నారు.

ప్రతీ నెల ఇవ్వాలి



పింఛన్ డబ్బులు ప్రతి నెల ఇస్తే బాగుంటుంది. సకాలంలో పింఛన్ వస్తే నిత్యావసర సరుకులకు ఇబ్బందిగా ఉండదు. ఆ డబ్బులు పేదలకు ఎంతగానో ఉపయోగపడేవి. రెండు నెలలుగా రాకుంటే అవసరాలు ఎలా తీరుతాయి.

–చెన్నమ్మ, ముట్పూర్

ఉన్నతాధికారులకు నివేదిస్తాం



పింఛన్ డబ్బులు రాని విషయం మా దృష్టికి వచ్చింది. ఉన్నతాధికారులకు నివేదిస్తాం. వీలైనంత త్వరలో పింఛన్లు పంపిణీ చేసేలా కృషి చేస్తాం.

–లక్ష్మి అనురాధ, ఎంపీడీఓ కొందుర్గు

వార్డెన్‌లు అందుబాటులో ఉండాలి

మున్సిపల్ కమిషనర్ వెంకటేశం

చేవెళ్ల: వసతి గృహాల్లో రాత్రిళ్లు వార్డెన్లు అందుబాటులో లేకపోతే విద్యార్థుల పరిస్థితి ఎవరు తెలుసుకోవాలని, ఇది సరైన పద్ధతి కాదని మున్సిపల్ కమిషనర్ వెంకటేశం అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న నాలుగు వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ నాలుగింటిలో ఒక ఎస్సీ బాలుర వసతిగృహంలో మినహా చేవెళ్లలోని ఎస్సీ బాలికల, బీసీ బాలుర, మోడల్ కళాశాల వసతి గృహాల్లో వార్డెన్‌లు అందుబాటులో లేకపోవటంపై ఆయన మండిపడ్డారు. తల్లిదండ్రులను వదిలి చదువుకోసం వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు అన్ని తానై వార్డెన్‌లే చూసుకోవాల్సి ఉంటుందని, అలాంటి వార్డెన్‌లే అందుబాటులో లేకపోతే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహాలను మరోసారి ఆకస్మికంగా తనిఖీ చేస్తానని.. ఏ వార్డెన్ అందుబాటులో లేరని తెలిసినా వారిపై చర్యలకు సిఫారసు చేస్తానని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా వసతి గృహాల్లో విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని గదులు, పరిసరాలను పరిశీలించారు. ఎస్సీ బాలికల వసతి గృహంలో వార్డెన్, సిబ్బంది ఎవరు లేకపోవటంపై ఆయన ఆశ్చర్యపోయారు. చిన్నారులకు ఏమైనా అనారోగ్య సమస్య వస్తే రాత్రిళ్లు ఎవరు చూసుకుంటారని సిబ్బంది, మ్యాట్రిన్ తీరుపై మండిపడ్డారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించటంతో పాటు వారికి ఎలాంటి సమస్యలు లేకుండా వార్డెన్‌లు అందుబాటులో ఉండి చూసుకోవాలని తెలిపారు. వాటిల్లో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావటంతో వాటిని సంబంధిత శాఖతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు ఉన్నారు.


చేవెళ్లలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థినితో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశం

గ్రామాల్లో శిథిల ఇళ్లను గుర్తించాలి

తహసీల్దార్ అజాం అలీ


మాట్లాడుతున్న తహసీల్దార్ అజాంఅలీ

కేశంపేట: వర్షాకాలంలో విపత్తుల నుంచి ప్రజలను రక్షించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ అజాంఅలీ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఇన్‌చార్జి ఎంపీడీఓ కిష్టయ్య ఆధ్వర్యంలో వర్షాకాలంలో ముందస్తు చర్యలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను గుర్తించి, వారిని పునరావాస కేంద్రాల్లో ఉంచాలని సూచించారు. తెగిపోయేందుకు సిద్ధంగా ఉన్న చెరువులను, కుంటలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిత, ఏఈ (ఆర్‌డబ్ల్యూఎస్) మొయిన్, ఏపీఓ అజీజ్, హెడ్ కానిస్టేబుల్ రాములు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు


చేవెళ్లలో కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


షాద్‌నగర్‌రూరల్: ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌రూరల్: మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) జన్మదిన వేడుకలను గురువారం మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, సోలీపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పలు సామగ్రి అందజేశారు. ఫరూఖ్‌నగర్‌లోని భవానీమాత దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో కేక్ కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్.నటరాజ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో..

చేవెళ్ల: మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శంకర్‌పల్లి చౌరస్తాలో కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల క్రిష్టారెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, కనీస వేతన బోర్డు మాజీ చైర్మన్ నారాయణ, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ గోనే కరుణాకర్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

మొయినాబాద్‌రూరల్: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమైందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకుడు రవియాదవ్, వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తపల్లి తిరుపతిరెడ్డి, శ్రీహరియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌బూత్‌ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు


పాపిరెడ్డిగూడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కెమెరా

కేశంపేట: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్‌లు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ వైఫై సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని పాపిరెడ్డిగూడలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి ఆర్థికసాయంతో, బైర్కాన్‌పల్లి, లేమామిడి, తొమ్మిదిరేకుల, కొత్తపేట గ్రామాల్లో నాయకులు, దాతల ఆర్థికసాయంతో సీసీ కెమెరాలను పోలీసులు ఏర్పాటు చేయించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి నేర నియంత్రణకు కృషి చేస్తామని పోలీసులు తెలిపారు.


తలసేమియా వ్యాధిగ్రస్తులకు చేయూత



చెక్కు అందజేస్తున్న కేటీఆర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

షాద్‌నగర్: తలసేమియాతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్‌రెడ్డి గురువారం రూ.3లక్షల చెక్కును మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందజేశారు. కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ తలసేమియా వ్యాధిగ్రస్తులకు వైద్య ఖర్చుల నిమిత్తం చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్‌రెడ్డిని మాజీ మంత్రి అభినందించారు.

మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు


కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు

శంకర్‌పల్లి: మండలంలోని చెందిప్పలో వెలసిన 11వ శతాబ్దపు మరకత శివాలయాన్ని గురువారం నగరంలోని హఫీజ్‌పేట్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి, ఆలయ చిత్రపటం అందించారు. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. మరకత శివాలయాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, అవకాశం ఉన్నప్పుడల్లా వచ్చి వెళ్తుంటానన్నారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందంగౌడ్, చైర్మన్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

షాద్‌నగర్: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులు ప్రారంభించిన నేపథ్యంలో గురువారం పూర్వ విద్యార్థులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు అందె మోహన్, ఆకుల ప్రదీప్, సయ్యద్ ఖదీర్, సత్తయ్య, వీరేష్, నర్సింహ, వెంకటేశ్‌గౌడ్, బాలకృష్ణ, ప్రభాకర్, భాను, గణేష్, వీరాంజనేయులు, సునీల్, రామాంజనేయులు, శివ, రఘు, శ్రీకాంత్, రవితేజ, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

పట్టణానికి చెందిన ఆకుల నిర్మల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అయితే బాధిత కుటుంబ సభ్యులు ఆర్థికసాయం అందించాలని ఎమ్మెల్యేను కోరగా.. సీఎం సహాయ నిధి నుంచి రూ.4.40లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చెంది తిరుపతిరెడ్డి, కొమ్ము కృష్ణ, కుమార్‌గౌడ్, అశోక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్‌దే విజయం

జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అవినాశ్‌రెడ్డి


దివ్యాంగులకు స్కూటీలు అందజేస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అవినాశ్‌రెడ్డి, నాయకులు

షాబాద్: వచ్చే స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. గురువారం షాబాద్ స్టార్ గార్డెన్‌లో తెలంగాణ ఉద్యమ నేత, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం గిఫ్ట్ ఏ స్మైల్ కింద ఆయన సొంత డబ్బులతో 150 మంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు, 5 మంది దివ్యాంగులకు స్కూటీలను అందించారు. ఈ సందర్భంగా అవినాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో హామీలు ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. కేసీఆర్ అడుగుజాడల్లో యువనేత కేటీఆర్ తెలంగాణ సమాజ పునర్నిర్మాణం కోసం చేస్తున్న సేవలో అందరం భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా పేద ప్రజలకు తనవంతు సహాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జడల రాజేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొలన్ ప్రభాకర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌యాదవ్, నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కుమ్మరి దర్శన్, మహేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సతీష్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, మద్దూరు పాండు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అన్నదానం.. మహాదానం

కుమ్మరి సంఘం డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం


అన్నదానం చేస్తున్న సంఘం నాయకులు

షాద్‌నగర్‌రూరల్: అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని కుమ్మరి సంఘం డివిజన్ అధ్యక్షుడు నడికూడ శ్రీశైలం అన్నారు. కుమ్మరి నారాయణ, కుమ్మరి రాములు(రిటైర్డ్ ఎస్‌టీఓ) జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీశైలం, జ్ఞానేశ్వర్ గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవ అని, ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడంతో ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతినెల అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్, రమేష్, కృష్ణ, సాయిలు, రమేష్, కృష్ణయ్య, శ్రీను, వెంకటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహానికి సొంత భవనం నిర్మించాలి

చేవెళ్ల: చేవెళ్లలో కళాశాల విద్యార్థినుల కోసం మంజూరైన వసతి గృహానికి సొంత భవనం నిర్మించి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహిపాల్ అన్నారు. చేవెళ్లలో గురువారం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. పట్టణ కేంద్రంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినిల కోసం గతంలో అద్దె భవనంలో కొనసాగిన వసతి గృహాన్ని ఇప్పుడు కొనసాగించకుండా వదిలేశారన్నారు. సొంత భవనం లేకపోవటంతో దీనిని ఎవరు పట్టించుకోవటం లేదన్నారు. చేవెళ్ల పరిసర ప్రాంతాల నుంచి ఎంతో మంది పేద విద్యార్థులు కళాశాలలో చదువుకోవటానికి వస్తున్నారని, వారికి అందుబాటులో వసతిగృహం లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వసతి గృహానికి సొంత భవనం నిర్మించి కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, హరికృష్ణ, అనిల్, ప్రణవ్, సందీప్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


షాద్‌నగర్‌రూరల్: ఆర్‌ఐ రోజాకు వినతిపత్రం అందజేస్తున్న యూఎస్‌పీసీ నాయకులు

షాద్‌నగర్‌రూరల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం యూఎస్‌పీసీ నాయకులు ఆర్‌ఐ రోజాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాశాఖకు సంబంధించి అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతులను వెంటనే విడుదల చేయాలని కోరారు. జీఓ నంబర్ 25ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు వెంకటయ్య, నర్సింలుగౌడ్, శంకర్, కృష్ణయ్య, రవీంద్రనాథ్, సత్యం, చంద్రశేఖర్, శివరాములు, చంద్రశేఖర్, తిరుమలయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

కేశంపేట: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయులు తహసీల్దార్ అజాం అలీకి వినతిపత్రం అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కృష్ణయ్య, రామకృష్ణ, వినీత్, చిన్నరావు, అరుణ్, రాజు, విజయ్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: పాఠశాలల్లో నెలకొన్న సమస్యలతో పాటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం కొందుర్గు తహసీల్దార్ రమేశ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్‌సాగర్, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

కొండా వెంకటరంగారెడ్డి సేవలు మరువలేనివి

బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత్‌రెడ్డి


విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చేవెళ్ల: దివంగత కొండా వెంకటరంగారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం దివంగత కొండా వెంకటరంగారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వర్రాలింగం, నాయకులు శంకర్‌గౌడ్, పీసరి శ్రీకాంత్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, మధూకర్‌రెడ్డి, కృష్ణ, భార్గవ్‌రెడ్డి, గణేశ్, జయసింహారెడ్డి తదితరులు ఉన్నారు.